ఎమ్మెల్యే కృష్ణారావుకు హ్యాట్రిక్ పక్కా..

కేపీహెచ్‌బీ కాలనీలో బూత్ కమిటీ నేతలతో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు

దేవిగ్రాండ్ హోటల్‌లో బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 19 : కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావు హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. గురువారం కేపీహెచ్‌బీ కాలనీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కాలనీ 4, 7వ ఫేజ్‌లకు చెందిన బూత్ కమిటీ నేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో కూకట్‌పల్లి నియోజకవర్గం కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధిని సాధించిందన్నారు. ఎమ్మెల్యే కృష్ణారావు పట్టుదలతో నిధులు తీసుకొచ్చి నియోజకవర్గంలో ప్రధాన సమస్యలన్నింటినీ పరిష్కరించి ఆదర్శవంతంగా అభివృద్ధి చేశారన్నారు. కేపీహెచ్‌బీ కాలనీలో మోడల్ రైతుబజార్, ఫిష్ మార్కెట్, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్, మోడల్ మార్కెట్, ఇండోర్ స్టేడియాలు, పార్కుల అభివృద్ధి, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు అందుబాటులోకి తెచ్చారన్నారు. వేలాది కోట్లాతో కాలనీలో సమస్యలన్నీ పరిష్కరించారని.. వేలాది మందికి సంక్షేమ ఫలాలు అందాయన్నారు. చేసిన అభివృద్ధి, పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు కండ్లముందే కనబడుతున్నాయని.. కృతజ్ఞతగా మాధవరం కృష్ణారావును మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత డివిజన్ ప్రజలపై ఉందన్నారు. కాలనీలలోని ప్రతి ఇంటికెళ్లి తొమ్మిదేండ్ల కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని.. బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించేలా పనిచేయాలని కోరారు. స్థానిక నేతలంతా సంఘటితంగా పనిచేసి కృష్ణారావుకు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జనగాం సురేశ్‌రెడ్డి, మందలపు సాయిబాబా చౌదరి, కట్టా నరసింగరావు, రాజేశ్ రాయ్, వెంకట్‌రెడ్డి, సాయిశ్రీనివాస్ తదితరులున్నారు.

● అభివృద్ధి సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం..

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 19 : అభివృద్ధి సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని.. తొమ్మిదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ నాయత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని మాధవరం కృష్ణారావు భారీ మెజార్టీతో గెలిచేలా పనిచేయాలని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు అన్నారు. గురువారం కేపీహెచ్‌బీ కాలనీ, వివేక్‌నగర్ కాలనీలలో బూత్ కమిటీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయత్వంలో కూకట్‌పల్లిలో జరిగిన అభివృద్ధి ప్రజలకు కండ్లముంటే కనబడుతుందన్నారు. పిలిస్తే పలికే నాయకుడు మాధవరం కృష్ణారావు అని.. అందరికీ అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే నాయకుడిని గెలిపించుకోవాల్సిన అవసరముందన్నారు. కాలనీలోని ప్రతీ ఇంటికెళ్లా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు వివరించాలన్నారు. ఎన్నికల్లో మాధవరం కృష్ణారావుకు భారీ మెజార్టీని అందించేలా కార్యకర్తలు నాయకులు సమిష్టిగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, పాతూరి గోపి, పవన్‌కుమార్ ఉన్నారు.

● మాధవరం కృష్ణారావు గెలుపు లాంఛనమే..

కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపు లాంచనప్రాయమే అని బూత్ స్థాయి కమిటీ సభ్యులకు ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్ గౌడ్ పిలుపు నిచ్చారు. గురువారం డివిజన్ పరిధిలోని మూసాపేట దేవిగ్రాండ్ హోటల్‌లో నిర్వహించిన బూత్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవంబర్ 30న తెలంగాణలో జరిగే శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలిపించి కూకట్‌పల్లిలో గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై పోటీ చేసేందుకు ప్రత్యర్థి పార్టీలకు ఎదిరించే దమ్ము ధైర్యం తికమక పడుతున్నారని తెలిపారు. ఫతేనగర్ డివిజన్‌లోని అన్ని బూత్‌లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అంకిత భావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రతి బూత్‌లోను మెజార్టీ ఓట్లు వచ్చేలా ఓటర్లను బోలింగ్ బూత్ వరకు తీసుకు వచ్చే బాధ్యతలను పార్టీ శ్రేణులు తీసుకోవాలని సూచించారు. బూత్ కమిటీ సభ్యులు, ఏరియా బస్తీ కమిటీ సభ్యులు సంయుక్తంగా బూత్ పరిధిలోని ఓటర్లను కలిసి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించి బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బిక్షపతి, సుధర్శన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సురేందర్‌నాయుడు పాల్గొన్నారు.

● బాలానగర్‌లో ..

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం.. కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపు పక్కా అని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం బాలానగర్ సామ్రాట్ ప్రెసిడెన్సీ హోటల్‌లో బూత్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చెరబండరాజునగర్, రాజుకాలనీ, హరిజన బస్తీ, అంబికాకాలనీ, దాసరిబస్తీ, గౌడబస్తీ, మందులబస్తీ, కుమ్మరిబస్తీ, బాలానగర్ పాత బస్తీలకు సంబంధించిన 14 బూత్ కమిటీ సభ్యులతో క్షేత్రస్థాయిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బూత్ కమిటీ సభ్యులకు దిశా నిర్ధేశణం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే శాసన సభ ఎన్నికలలో కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు భారీ మజార్టీతో గెలుపొందడం ఖాయమని తెలిపారు. బూత్ కమిటీ సభ్యులు నిబద్ధతతో పని చేసి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని సూచించారు. బూత్ కమిటీ సభ్యులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసేలా సిద్దం చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మందడి సుధాకర్‌రెడ్డి, ఎండీ ఖాజా, నర్రా దేవేందర్‌రెడ్డి, ఆర్. రవీందర్, శ్రీనివాస్ ముదిరాజ్, మహంకాలి సూరి, కుమార్, బీఎన్ స్వామి, యెలిజాల యాదగిరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీలో బూత్ కమిటీ నేతల సమావేశంలో మాజీ కార్పొరేటర్ బాబూరావు



సామ్రాట్ హోటల్‌లో బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

తిరుమల తిరుపతి దేవస్థానంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శ్రీవారిని గురువారం దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్ మూడోసారి బాధ్యతలు చేపట్టాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, దొడ్ల వెంకటేశ్ గౌడ్ ఉన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 19

సీఎం హ్యాట్రిక్ సాధిస్తే కాలినడకన తిరుమలకు

మియాపూర్, అక్టోబర్ 19 : ప్రజాధరణతో రెండు దఫాలు ఘన విజయం సాధించిన సీఎం కేసీఆర్ ఈ ఎన్నికలలోనూ హ్యాట్రిక్ సాధించేలా వెంకటేశ్వర స్వామి అనుగ్రహించాలని ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ వేడుకున్నారు. సీఎం కేసీఆర్ మూడోసారి సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మరుక్షణమే తిరుమల కొండకు కాలినడకన వస్తానని మొక్కుకున్నట్లు తెలిపారు.

ఘనంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు

కేపీహెచ్‌బీ కాలనీ కనకదుర్గా దేవాలయంలో మహాచండీదేవి అలంకరణలో అమ్మవారు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 19 : కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని కనకదుర్గా దేవాలయంలో దేవీ శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. గురువారం అమ్మవారిని శ్రీమహాచండీదేవిగా అలంకరించి పూజలు చేశారు. నేడు అమ్మవారిని సరస్వతి దేవిగా అలంకరించి పూజలు చేయనున్నారు. ఈ వేడుకలలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

వాసవీ దేవాలయంలో..

కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని వాసవీ కన్యకపరమేశ్వరీ దేవాలయంలో శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా అమ్మవారిని శ్రీలలితాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. నేడు అమ్మవారిని సరస్వతిదేవిగా అలంకరించి పూజలు చేయనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ చెరుకు కుమారస్వామి తెలిపారు.

బాలానగర్‌లో..

బాలానగర్, అక్టోబర్ 19 : దేవీ శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా జరిగాయి. గురువారం ఫతేనగర్ జవహర్‌నగర్‌కాలనీలో కనకదుర్గదేవి, శీతలాదేవి, కాళికాదేవి ఆలయ ధర్మకర్తలమండలి ఆధ్వర్యంలో ఆలయ పూజారీ దోర్భల కాశీనాథ్ శర్మ నేతృత్వంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఐదవరోజు అమ్మవారు శ్రీలలిత దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

ఫతేనగర్‌లో శ్రీలలిత దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

BEFORE THE HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, R.R. DT. AT :: L.B. NAGAR
C.C.No: 262 OF 2023

Between:
Dr. V.Rama Krishnaiah & another
...Complainants
And
M/s. Chaganti Homes, represented by its Managing Partner & another
...Opposite Parties

To
1. M/s. Changanti Homes, firm rep. by its Managing Partner, K.S.S. Rajendar Prasad, R/o. Plot No. 41, 287, 288, Flat No. 501, Balaji Rajendar Residency, Street No. 11, Addagutta Society, Near Cake Castle Bakery, Kukatpally, Hyderabad- 072.
2. K.S.S. Rajendar Prasad, S/o. K.Siva Raju, R/o. Plot No. 42, Subhodaya Nagar, Opp. to Patel Kunta Park, Kukatpally Hyderabad-072.

Please take notice that the above named complainants filed the above complaint against you for refund/recovery of Rs. 26,58,700/- jointly and severally with subsequent future interest. The Hon'ble Commission has ordered service of notices by way of paper publication against you. Therefore, you are hereby directed to appear before the afore said Hon'ble Commission on 20-11-2023 at 10.30 am either personally or through an advocate after duly instruct, failing which the matter will be heard in your absence.

//BY ORDER OF THE COMMISSION//
M.Nageswara Rao, Advocate
H.No. 1-1-545/A, Flat No. 102 1st Floor, Aditi Arcade Gandhinagar, Hyderabad-020,
Cell No. 9848933509.

ఒక్కేసి పువ్వేసి చందమామ..

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 19 : శ్రీరామరామ ఉయ్యాలో.. జయరామరామ ఉయ్యాలో, ఒక్కేసి పువ్వేసి చందమామా అంటూ బతుకమ్మ ఆటపాటలతో మహిళలు సందడి చేస్తున్నారు. గురువారం కూకట్‌పల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో బతుకమ్మ వేడుకలు కోలాహలంగా జరిగాయి. మహిళలు, యువతులు ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం రంగధాముని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

ప్రేమ విఫలమై.. యువకుడి బలవన్మరణం

దుండిగల్, అక్టోబర్ 19: ప్రేమ విఫలమై ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన అల్లు హనిమి రెడ్డి(25) ఉపాధికోసం నగరానికి వలస వచ్చాడు. మల్లంపేటలో ఉంటున్న తన అక్క వద్ద ఉంటూ ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి భోజనం తర్వాత తన గదిలోకి వెళ్లిన హనిమి రెడ్డి గురువారం ఉదయం ఎంతకీ బయటకు రాలేదు. తలుపులకు లోపలి నుంచి గడియవేసి ఉండటంతో అనుమానించిన కుటుంబ సభ్యులు కిటికీలో నుంచి చూడగా.. ఫ్యాన్‌కు ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. అప్పటికే హనిమిరెడ్డి మృతిచెందినట్లు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీవైద్యశాలకు తరలించారు. ఇదిలా ఉండగా.. హనిమిరెడ్డికి కొంతకాలంగా ఓ యువతితో ప్రేమ వ్యవహారం నడుస్తున్నదని, ఇటీవల ఆ యువతి ముఖం చాటేయడంతో కొన్ని రోజులుగా అతడు ఇంట్లో దిగాలుగా ఉంటున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రేమ విఫలం కావడం వల్లే బలవన్మరణం చెందినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.